క్లుప్తంగా

గ్రామాల్లో రుణమాఫీపై సర్వే



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు గురువారం ఇంటింటా సర్వే నిర్వహించారు. మండలంలోని మల్లయ్యపల్లి, మాచాపూర్ గ్రామాలలో ఏడీఏ లక్ష్మీప్రసన్న, ఏవో అనిల్‌కుమార్ కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా రుణమాఫీ కాని రైతులకు సంబంధించిన వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈవో రాజాగౌడ్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలిసిన డీసీసీబీ మాజీ చైర్మన్



బాన్సువాడ : బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను గురువారం హైదరాబాద్‌లో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసిన పోచారం భాస్కర్‌రెడ్డి వారికి శాలువలతో సన్మానించారు. వ్యవసాయ శాఖ సలహాదారులుగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం త్వరలో ప్రమాణస్వీకారం చేస్తుండడంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ప్రమాణ స్వీకారానికి రావాలని సూచించినట్లు తెలిసింది.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు గురువారం మండల వైద్యాధికారి హిమబిందు పరీక్షలు నిర్వహించారు. 359 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫరీదా, ఏఎన్‌ఎం రాజమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వానరాల 'గ్యాంగ్‌వార్'



మాచారెడ్డి : మండలంలోని ఘన్ పూర్‌లో దాదాపు రెండు వందల పైచిలుకు వానరాలు రెండు జట్లుగా విడిపోయి కొట్లాటకు దిగిన తీరును చూసి అందరూ విస్తుపోయారు. అవి కొట్లాడుకుంటూ జనాల మీదికి వస్తాయేమోనని భావించి పలువురు యువకులు ఓ గంట పాటు కష్టపడి వానరాలను చెదరగొట్టారు.

లింగంపేటలో బీజేపీ సభ్యత్వ నమోదు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి దత్తురాం మాట్లాడారు. దేశ ప్రజలు పీఎం మోదీకి అండగా ఉండడానికి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. 8800002024 నంబర్‌కు మిస్‌డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాంచందర్, నవీన్‌కుమార్, ఎల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



కామారెడ్డి టౌన్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్‌లో ఆదివాసీ ఆడబిడ్డపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మహిళా మోర్చా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం మహనీయుల విగ్రహాల ఎదుట నిరసన తెలిపారు. కొత్త బస్టాండ్ ముందు రాష్ట్ర ప్రభుత్వం, నిందితుడి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, గిరిజన మోర్చా అధ్యక్షుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు ఆగడం లేదన్నారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, హరిక, రవి తదితరులున్నారు.



ఎల్లారెడ్డిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిబాబా తదితరులు



మద్నూర్‌లోని ఉన్నత పాఠశాలలో..



మాచారెడ్డి మండలం లచ్చాపేటలో..



మద్నూర్‌లో ఆకుపై వేసిన సర్వేపల్లి చిత్రం



భిక్కనూరులో..



ఉత్తమ ఉపాధ్యాయులు గంగాధర్, వెంకటరమణ, రమేశ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డీఈవో రాజు

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



నస్రుల్లాబాద్‌లో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. టీచర్ల సేవలను వక్తలు కొనియాడారు. - సాక్షి నెట్‌వర్క్



పిట్లంలోని బ్లూబెల్స్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు ఘనసన్మానం



బిచ్కుందలో విశ్రాంత ఉపాధ్యాయులకు..



తాడ్వాయిలో హెచ్‌ఎం సంగారెడ్డికి..



సదాశివనగర్‌లో..



బాన్సువాడలోని బాలికల జూనియర్ కళాశాలలో..



లింగంపేటలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో..



దోమకొండలో..



నాగిరెడ్డిపేటలో..



ఎల్లారెడ్డిలో..



లింగంపేటలో స్వయం పాలన దినోత్సవం



నిజాంసాగర్‌లో..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే సీజనల్ వ్యాధులు వస్తాయని డీఎల్‌పీవో వెంకట శ్రీనివాస్ అన్నారు. ఆయన గురువారం తాడ్వాయి మండలంలోని కన్‌కల్, సోమారం గ్రామాల్లో పర్యటించారు. డ్రెయినేజీలో మురికి తొలగించి శుభ్రం చేయాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేశారు. ఈ సందర్భంగా జీపీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో సవితారెడ్డి, కార్యదర్శులు విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్): ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీపీ కార్యదర్శి శివాజీ తండా వాసులకు సూచించారు. గురువారం మండలంలోని కుబ్యానాయక్ తండా ఆవరణలో జీపీ సిబ్బందితో గడ్డి మందు పిచికారి చేయించారు. జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్పీవో వెంకట శ్రీనివాస్

బిచ్కుందలో..

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలో గురువారం పంచాయతీ అధికారులు పారిశుధ్య పనులు చేయించి రోడ్లు శుభ్రం చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి మురికి కాలువలు శుభ్రం చేయించారు. 4,5,7,14 వార్డుల్లో తాగునీరు కలుషితమవుతున్నాయి. కుళాయిలలో మురికి నీరు వస్తుండడంతో పైపులు మరమ్మతులు చేయించారు. సింగిల్ ఫేస్ మోటార్లు బిగించి తాగునీరు అందించారు. స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్‌ను సరిచేశారు.

ఆధ్యాత్మికం

ముగింపు ఉత్సవాలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి పట్టణంలోని వైశ్యభవన్‌లో గురువారం ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. నెల రోజులు ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించినట్లు నాగరాజుగౌడ్ తెలిపారు.

బట్టు తండాలో తీజ్ వేడుకలు



రామారెడ్డి : రామారెడ్డి మండలంలోని బట్టు తండాలో గురువారం గిరిజనులు తీజ్ వేడుకలను గిరిజన సాంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించారు. నృత్యాలు చేస్తూ మహిళలు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



బాన్సువాడ : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ అన్నారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలో మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు కోళ్లను పంపిణీ చేశారు. మండలానికి 1500 కోళ్లు వచ్చాయని, మహిళలకు అదనపు ఆదాయం కోసం పెరటి కోళ్లు ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ నాయకులు కాంత్‌రెడ్డి, వెటర్నరీ వైద్యులు వెంకటేష్, ఏపీఎం గంగాధర్, గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వరూప తదితరులున్నారు.

పొదుపుపై అవగాహన



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ఆర్థిక అక్షరాస్యతపై సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పోచారం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డబ్బుల పొదుపు, ఏటీఎం వాడకంపై వారు మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముఖేష్, రవి కుమార్, రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా సురేందర్



లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల ప్రత్యేకాధికారిగా డీఆర్‌డీవో సురేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారిగా డీఈవో రాజు స్థానంలో సురేందర్‌ను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్, ఈజీఎస్, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సభను సక్సెస్ చేయాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కామారెడ్డిలో ఈనెల 15వ తేదీన జరిగే రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభను సక్సెస్ చేయాలని రాజా బహదూర్ వెంకట్‌రాంరెడ్డి ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో గురువారం రెడ్డి ఆత్మీయ సమ్మేళన సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కరుణాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యుత్ ఉద్యోగులకు ఎల్లారెడ్డి డీఈ విజయసారథి గురువారం అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడారు. ప్రజలు తడిసిన కరెంటు స్తంభాలను, వైర్లకు తాకుతున్న చెట్లను ముట్టకుండా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈ ప్రభాకర్‌రావు, ఏఈ తిరుపతిరెడ్డి, అశోక్, సాయినాథ్, కిష్టయ్య, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి గణనాథుల పంపిణీ



పట్టణంలో మట్టి గణపతులను అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు



తాడ్వాయిలో మండల అధికారుల ఆధ్వర్యంలో..



దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో..



భిక్కనూరులో భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో..



ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మట్టి గణపతుల ప్రదర్శన



బీబీపేటలో పంపిణీకి సిద్ధంగా ఉన్న వినాయకులు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యానగర్ రోటరీ ఆడిటోరియంలో గురువారం పర్యావరణ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షుడు పి రాజనర్సింహారెడ్డి, ప్రతినిధులు కృష్ణహరి, కాశీనాథం, శంకర్, సత్యం, కాశీనాథ్‌రావు తదితరులున్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాజిత్ అలీ పలువురికి మట్టి గణపతులను అందజేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు, ఎంపీవో సవిత, సింగిల్ విండో చైర్మన్ కపిల్‌రెడ్డి తదితరులున్నారు.

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రీన్ క్యాంపస్ ఈకో క్లబ్ ఆధ్వర్యంలో బోటని, ఫారెస్ట్రీ విద్యార్థులు చెరువు మట్టితో 300 గణేశ్ విగ్రహాలను తయారు చేసి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ కే విజయ్‌కుమార్, వృక్షశాస్త్ర విభాగాధిపతి దినకర్‌రావు, రాజశ్రీ, మానస, శారద ఉన్నారు.

దోమకొండ : మండల పరిషత్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ గురువారం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు.

భిక్కనూరు : పర్యావరణం పరిరక్షణ అందరూ బాధ్యతగా గుర్తించాలని న్యాయవాది లింగాల రాజబాబుగౌడ్ అన్నారు. గురువారం భిక్కనూరు మండల కేంద్రంలో భారతి సేవ సంస్థ ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయకులను ప్రజలకు పంపిణీ చేశారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

కామారెడ్డి టౌన్ : కామారెడ్డిలో వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఆయా శాఖల అధికారులు, హిందూ, ముస్లిం సంఘాలు, గణేశ్ మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పట్టణ సీఐ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని డీఎస్పీ నిర్వాహకులకు సూచించారు. సీఐ రవీందర్‌నాయక్, తహసీల్దార్ మహేందర్‌కుమార్, ఎస్సై మహేష్, మండపాల నిర్వాహకులు ఉన్నారు.

బాన్సువాడ/నిజాంసాగర్/మాచారెడ్డి/తాడ్వాయి దోమకొండ: పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. గురువారం శాంతి కమిటీ సమావేశం రెడ్డి సంఘంలో మాట్లాడారు. నిజాంసాగర్‌లో పండుగలు ప్రశాంతంగా జరుపు కోవాలని బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మాట్లాడారు. మాచారెడ్డిలో ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని మాచారెడ్డి ఎస్సై అనిల్ సూచించారు. ఠాణాలో మాట్లాడారు. తాడ్వాయిలో పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని తాడ్వాయి సీఐ సంతోష్‌కుమార్ అన్నారు. దోమకొండలో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని సీఐ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఓం యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో గురువారం ఓం యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుమల చక్రధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శెట్పల్లి రాజశేఖర్, కోశాధికారిగా పైడి సురేశ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్, మహేందర్, కార్యదర్శులుగా రాంశెట్టి భాస్కర్ తదితరులున్నారు.

అనారోగ్యంతో బీజేపీ సీనియర్ నాయకుడి మృతి



మద్నూర్(జుక్కల్) : బీజేపీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తమ్మెవార్ రమేశ్ సేట్ (83) గురువారం అనారోగ్యంతో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రమేశ్ సేట్ కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో ఉన్నారన్నారు. రమేశ్ సేట్ తండ్రి తమ్మెవార్ నాగ్‌నాథ్ సేట్ గతంలో జుక్కల్ ఎమ్మెల్యేగా పని చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కామారెడ్డి టౌన్ : మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి డబుల్ బెడ్ రూంలో నివాసం ఉంటున్న షేక్ ముక్తార్-షబాన దంపతుల కుమారుడు షేక్ రియాజ్(21) అనారోగ్యంతో గురువారం మృతి చెందగా మున్సిపల్ చైర్‌పర్సన్ బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆర్థిక సాయం అందజేశారు.

టిప్పర్లు తిరగడంపై వివాదం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మొరం టిప్పర్లు మా ఊరు నుంచి తింపితే మాకు అడిగినన్ని డబ్బులు ఇవ్వాల్సిందే లేకపోతే మా ఊరు నుంచి తిరగొద్దనే విషయంలో రెణ్నెళ్ల నుంచి జనగాం, లింగంపల్లి గ్రామాలకు చెందిన కొంత మందితో గొడవ జరుగుతుంది. ఈ విషయంలో లింగంపల్లి గ్రామ శివారులో తన టిప్పర్ల వద్దకు వచ్చిన సంతోష్‌ను కాపు గాసి లింగంపల్లికి చెందిన కొంత మంది యువకులు దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సంతోష్ తప్పించుకుని వెళ్లిపోగా వెంబడించి కారును ధ్వంసం చేశారు. ఈవిషయంపై ఎస్సై రంజిత్‌ను సంప్రదించగా ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

విద్యుత్ సమస్యలకు పరిష్కారం

కామారెడ్డి అర్బన్ : ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిరిసిల్ల రోడ్డు లోని విద్యుత్‌సబ్ స్టేషన్‌లో వినియోగదారుల నుంచి ఫిర్యాదు స్వీకరించి పరిష్కారం చూపారు. సీజీఆర్ఎఫ్ నిజామాబాద్ చైర్మన్ ఈ నారాయణ, సభ్యులు రామకృష్ణ, కిషన్, రాజాగౌడ్‌లు హాజరయ్యారు. ఫిర్యాదులను పరిష్కరించారు. ఎస్ఈ రమేష్‌బాబు, అపరేషన్ డీఈఈ కల్యాణ చక్రవర్తి తదితరులున్నారు.

నియామకం

లింగంపేట(ఎల్లారెడ్డి) : హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడుగా రజినీకాంత్‌గౌడ్‌ను ఎంపిక చేస్తూ జిల్లా కమిటీ అధ్యక్షప్రధాన కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రజినీకాంత్‌గౌడ్ లింగంపేట మండల పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శిగా 6 సంవత్సరాలు పనిచేశారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బిచ్కుంద(జుక్కల్): అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మంజీరా నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు తహసీల్దార్ సురేష్ రూ. 3వేలు జరిమానా విధించారు.